# ఆర్థిక అక్షరాస్యతతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టం

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్: ఆర్థిక అక్షరాస్యతతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టం అవుతుందని.. గ్రామీణుల్లో ఆర్థిక నైపుణ్యాత లక్ష్యంగా ఆర్బీఐ చర్యలు చేపట్టిందని ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ అన్నారు. నారాయణరావుపేట మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంకు వినియోగదారులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులకు నిర్వహించిన అవగాహనా సదస్సులో పాల్గొని పలువురికి చెక్కులను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక నైపుణ్యాతతో గ్రామీణ మహిళలు సమర్థవంతంగా తమ ఆర్థిక భవిష్యత్తును నిర్మించుకోగలుగుతారని దానిని దృష్టిలో పెట్టుకొని ఆర్బీఐ తగిన నిబంధనలు రూపొందించి వారిని చైతన్యం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఐ రీజనల్ డైరక్టర్ చిన్మయి, జనరల్ మేనేజర్ సుప్రభాత్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గోమతి, యూనియన్ బ్యాంక్ డీజీఎం అరవింద్, రీజనల్ హెడ్ శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ హరిబాబు, స్థానిక బ్రాంచ్ మేనేజర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.